సంజయ్ కల్వకుంట్లకు
ట్రస్మా సంపూర్ణ మద్దతు

■ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు

మెట్‌పల్లి, నవంబర్ 27: బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు ట్రస్మా తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు ప్రకటించారు. సోమవారం మెట్‌పల్లిలోని స్థానిక ఎమ్మెల్యే నివాసంలో డాక్టర్ సంజయ్ కల్వకుంట్లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక మొదటి నుంచి బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో ట్రస్మా మద్దతు ఇస్తుందని, రెండు ఎన్నికల్లోనూ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు ట్రస్మా మద్దతిచ్చి అనేక సమావేశాలు నిర్వహించి ఆయన గెలుపులో భాగస్వాములయాయమ న్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఆంధ్ర ప్రాంత స్కూళ్లను ఇక్కడ ఏర్పాటు చేయకుండా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అడ్డుకొని ఇక్కడి వారే స్కూళ్లు నడుపుకునేందుకు సహకరించారన్నారు. కరోనా సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బందికి రూ. 2 వేలు నగదు, 25 కిలోల చొప్పున బియ్యం అందించారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో సంజయ్‌ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, పట్టణ అధ్యక్షులు దొంతుల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాటలను వక్రీకరించారు

మాట్లాడుతున్న మత్స్యపారిశ్రామిక సహకారం సంఘ ఉపాధ్యక్షుడు

కోరుట్ల రూరల్, నవంబర్ 27: కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మత్స్యకారులకు చేస్తున్న సంక్షేమాభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు రాజకీయ లబ్ధికోసం ఆయన మాటలను వక్రీకరించారని మత్స్యపారిశ్రామిక సహకారం సంఘ ఉపాధ్యక్షుడు పల్లికొండ లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రోజురోజుకు బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరాభిమానాలు చూసి కోరుట్ల ఎమ్మెల్యేపై దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రచారంలో భాగంగా కోరుట్ల మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే పలు కుల సంఘాల నాయకులతో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపి కారు గుర్తు ఓటెయాలని కోరారు. కొంత మంది గంగపుత్రులు బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు మద్దతు కూడకడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సమయంలో ఎమ్మెల్యే మాట్లాడిన మాటలను వక్రీకరించారన్నారు. కొందరు దురుద్దేశంతో అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో కోరుట్ల, పైడిమడుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు జుంబర్తి రమేశ్, తోకల రాము, నాయకులు పల్లికొండ నరేశ్, పెద్ద నర్సయ్య, దేశవేని మోహన్, పండరి, రంజిత్, చిట్యాల భూమయ్య, రమేశ్, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో పోలీసుల కవాతు

మల్లాపూర్, నవంబర్ 27 : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కేంద్రం నుంచి వచ్చిన పోలీస్ బలగాలతో సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతు ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. ఈ కవాతులో డీఎస్పీ రవీందర్, సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ నవీన్‌కుమార్, సీఆర్‌పీఎఫ్, పోలీసులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంలో కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు

నాటికీ.. నేటికీ తేడాను గమనించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి : నర్సారెడ్డికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మల్లాపూర్, నవంబర్ 27: గ్రామాల్లోని రైతులు గతంలోని పరిస్థితులు.. ప్రస్తుత పరిస్థితులను గమనించాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం మొగిలిపేట గ్రామంలో నిర్వహించిన మున్నూరు కాపు సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, రుణ మాఫీ పథకాలను అందించిన ఘనత కేవలం సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ పథకాలతో రైతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా మున్నూరు కాపు కుల సంఘాల అభివృద్ధికి తన వంతు కృషి చేశానన్నారు. రాబోయే ఎన్నికల్లో తన కుమారుడు సంజ య్ కల్వకుంట్లను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలకు ఎళ్లవేళల అందుబాటులో ఉండే లోకల్ నాయకుడు, బీఆర్ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు మున్నూరు కాపు సంఘాల నాయకులు మద్దతు ఇవ్వడం హర్షణీయమన్నారు. స్థానికంగా ఉండి ప్రజలకు సేవలు అందించే సంజయ్‌ను ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలిపారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, వైస్ ఎంపీపీ గౌరు నగేశ్, నాయకులు ఓస రాజారెడ్డి, ద్యాగ గంగారెడ్డి, గురిజెల నర్సయ్య, సరికెల మహిపాల్, తోట రాజారెడ్డి, సుతారి రాజేందర్, మల్లారెడ్డి, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సుమారు 100 మంది యువకుల చేరిక

■ ఆలోచించి ఓటెయండి
■ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
■ మొగిలిపేట గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనం
■ హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

కోరుట్ల, నవంబర్ 27: పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో సుమారు 100 మంది యువకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు గుర్రాల ప్రవీణ్, గెల్లె గంగాధర్, యాటం అరుణ్, తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లోకి శేర్ నర్సారెడ్డి

మెట్‌పల్లి, నవంబర్ 27: కోరుట్ల పట్టణానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. గులాబీ కండువా కప్పి నర్సారెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఇది భవిష్యత్‌లోనూ కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల గెలవాలనే లక్ష్యంతో తాను కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు పూదరి సుధాకర్‌గౌడ్, ఒజ్జెల శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్

బీఆర్ఎస్‌లో చేరికలు

మెట్‌పల్లి, నవంబర్ 27 : ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండా, ఫకీర్‌కొండాపూర్ గ్రామాల్లోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు యువులకు, వివిధ కుల సంఘాల సభ్యు లు సోమవారం మెట్‌పల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సంజయ్ గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలనే ఆకాంక్షతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కు మద్దతుగా పార్టీలో చేరుతున్నామన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

కోరుట్ల రూరల్, నవంబర్ 27: మాదాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటెసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

'బీజేపీ దళిత వ్యతిరేకి'

కోరుట్ల/ఇబ్రహీంపట్నం, నవంబర్ 27: బీజేపీ దళితుల వ్యతిరేక పార్టీ అని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు నిత్యకృత్యమయ్యాయని, బీజేపీని దళితులు నమ్మవద్దని టీఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, టీఎంహెచ్‌డీ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం మాదిగ, మాదిగ సంఘాల ఫ్రంట్ అధ్యక్షుడు కొక్కెర భూమన్న మాదిగ అన్నారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ బీజేపీని దళిత వ్యతిరేక పార్టీ అని, వర్గీకరణ ప్రధాన శత్రువని మొన్నటి వరకు విమర్శించి నేడు బీజేపీకి మాదిగల 30 ఏళ్ల ఉద్యమాన్ని తాకట్టు పెట్టాడని విమర్శించారు. బీజేపీ బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార దాహంతో మోసపూరిత మాటలతో తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వర్గీకరణ డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. బీజేపీ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్ గతంలో దళిత రక్షణ చట్టాలను లొట్టపీస్ చట్టాలని అవమానించిన వ్యక్తి అని, దళిత సమాజం ఆయనను చిత్తుగా ఓడించి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్‌తోనే దళితులకు రక్షణ సాధ్యమని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో ఆయనకు సాటి ఎవరూ లేరన్నారు. దళితుల అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో కోరుట్లలో నాయకులు ఇటుక గోపి మాదిగ, ఎర్ర రాంచందర్ మాదిగ, తార మాదిగ, వెంకటేశ్ మాదిగ, రమేశ్ మాదిగ, దశరథ్ మాదిగ, కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కనుక రాజు, వేముల బలరాం, కొక్కెర భూమన్న, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు బొమ్మెన గణేష్ నాయకులు చిట్యాల వినోద్, గోపి, వెంకటేష్, రమేశ్, రాజేశ్, పరమేశ్, అరుణ్, జగన్, ప్రవీణ్, అవినాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.